# ఈ.డీ కక్ష సాధింపు పై కాంగ్రెస్ నాయకుల ధర్నా...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి),కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి, నరేంద్ర మోడీ ఈడి పేరుతో రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం, టీపీసీసీ టీపీపీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టీ యు సి నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళ నాయకులు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

-మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వం స్పందించాలి!
-లేకుంటే ఆందోళనలు ఉదృతం చేస్తాం!
-ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులు రోడ్డు ఎక్కడం సిగ్గుచేటు!
-ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులపై రాజకీయమా?
-ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్!
జర్నలిస్టుల నిరాహార దీక్షకు ప్రజా సంఘాల మద్దతు! 4 వ రోజుకు చేరుకున్న దీక్ష.



వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) :వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.గురువారం వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ సెంటర్ లో తూర్పు జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయనతో పాటు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దేశాయిపేటలో తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిందని వాటిని పంపిణీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రోడ్డు ఎక్కడం సిగ్గుచేటని విమర్శిస్తూ ప్రభుత్వం దిగివచ్చి వెంటనే జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని,ఈ విషయంలో మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని లేకపోతే వారి తరపున ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కేడల ప్రసాద్,తెలంగాణ కొమురయ్య,ఐతం నగేష్, పెరుమాండ్ల లక్ష్మణ్,జర్నలిస్టులు తదితరులు పాల్గోన్నారు.

# భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం



వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) :సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు కోలాటాలు, డప్పు చప్పులతో కలసి భూభారతి చట్టం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం %-% విది విధానాలు వివరించారు.రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యేలా జిల్లా కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని,భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.

ఎంతో మంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం తేవడం జరిగింది.రాష్ట్రంలో తొలి విడతగా 4 మండలాల్లో అమలు చేస్తున్నామని,ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూభారతి పోర్టల్ లో ఉండబోతున్నాయి అన్నారు.

భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు. రైతు భూముల సమస్యలకు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతో ధరణి పోర్టల్ అమలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. ధరణి పోర్టల్ లో ఏ ఒక్క నిర్దిష్టమైన సమస్య పరిష్కరించలేదన్నారు.మధ్య దళారులు రైతులను దోపిడీ చేశారన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి పరకాల నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు...

: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని జీతేపీర్ దర్గా లో నిర్వహించిన ఉర్స్ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుకు రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు అని, ఇక్కడ జరిగే ఉర్స్ వేడుకల్లో కులమతాలకతీతంగా అందరూ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు మస్జిద్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలీమ్, చంద్రగిరి సతీష్, నాయకులు ప్రవీణ్ గౌడ్, సలీం ఖాన్, మస్జిద్ కమిటీ అధ్యక్షులు మీర్ ఫరూక్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ అక్బర్, మహమ్మద్ ఖాజా పాషా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

## రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా



బెల్లంపల్లి, ఏప్రిల్17 (వుదయం ప్రతినిధి) తాండూరు మేజర్ గ్రామ పంచాయతీలో పదిరోజులుగా కుళాయి నీళ్లు సరిపడా రాక నరకయాతనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మేదరి వాడ ప్రజలు కాళీ బిందెలతో రోడ్డుపై ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చాలా చోట్ల పైపులైన్ పగిలి నీళ్లు రావడం లేదని నీరు వృధాగా పోతుందని అన్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పెడ చెవినా పెడుతున్నారని ఆరోపించారు. పక్క కాళినిలోకి వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది ఆవేదన వ్యక్తంచేశారు.నీటి ఎద్దడిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తాండూరు ఈవో ధర్నా చేస్తున్న సంఘటన స్థలానికి చేరుకుని వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిఅర్ఎస్ నాయకులు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి),బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభను బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ వేడుకలను విజయవంతం చేయటానికి గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం స్థాయి సన్నాక సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె. పి వివేకానంద అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ వరంగల్ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని వారు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఅర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, కాసాని సుధాకర్ ముదిరాజ్, బాలాజీ నాయక్,, చందు ముదిరాజ్, ఆర్గనైజషన్ సెక్రటరీ సాంబ శివరెడ్డి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల, రాజీవ్ యువ వికాస్ స్కీమ్ వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు



సత్తుపల్లి. ఏప్రియల్ 17 (వుదయం ప్రతినిధి) కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల ఇండ్లకు వెళ్లి ఎంక్వయిరీ నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో వార్డు ఆఫీసర్ పర్యవేక్షణలో దరఖాస్తు చేసుకున్న కుటుంబాల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహ మాట్లాడుతూ ప్రజా పాలనలో,మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని అర్హులైన వారందరిని గుర్తిస్తున్నామన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లు నాగవాణి శ్రీనివాసరావు, మెప్మా జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ ఆంగోతు రామారావు,కాకర్ల రామకృష్ణ,గుంట్రు సూర్య, నజీర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐ ఫోకస్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు.



తిరుపతి, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి). తిరుపతి రూరల్ మండలం ఓటరులోని ఐ ఫోకస్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎల్. రమేష్ బాబు మాట్లాడుతూ, "స్కూల్ స్థాపించి నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నాము. ఈ విజయానికి ప్రధాన కారణం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సహకారం," అని తెలిపారు డైరెక్టర్ భువనేశ్వరి ప్రతి రోజు విద్యార్థుల ఫిజికల్ యాక్టివిటీ అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ఉంటారని అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ఉంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ సంధ్య మాట్లాడుతూ, ప్రతి రోజు విద్యా విధానాన్ని మెరుగుపరుస్తూ, విద్యార్థులపై ఫోకస్ పెట్టి అభ్యాసాన్ని నూతనంగా రూపొందిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు, ఒలంపియాడ్ పతకాల పంపిణి.



సత్తుపల్లి ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)స్థానిక గుడిపాడు రోడ్ లోని చైతన్య టెక్నో స్కూల్ నందు ప్రీప్రైమరి విద్యను పూర్తి చేసి ప్రైమరీ స్కూల్ నకు మరియు ప్రైమరీ విద్యను పూర్తి చేసి హై స్కూల్ కు ప్రమోట్ అయిన విద్యార్థులకు ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. అదే విధంగా ఐ.యన్.టి.యన్.ఓ. వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతీయ స్థాయిలో నిర్వహించే ఒలంపియాడ్ పోటిలలో మొదటి స్థాయిలో ఉత్తీర్ణత సాధించి, రెండవ స్థాయిలో జరిగిన పోటీ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రత్యేక బహమతులు, గోల్ట్ మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించిన 120 మంది విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈకార్యక్రమలకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ. కిరణ్ కుమార్, సత్తుపల్లి పట్టణ వాస్తవ్యులు ప్రత్యేక అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు శ్రీమతి. సుధా కొనకళ్ళ అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా ప్రాతినిధ్యం వహించాలని శారీరక, మానసిక దృఢత్యం పెంచుకోవాలని కిరణ్ సూచించారు. విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలని సుధా కొనకళ్ళ సూచించారు.ఈకార్యక్రమంలో చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ వై.మురలీకృష్ణ, డైరక్టర్లు ఆర్. సుజాత, ఆర్. రాకేష్, యం. రవికుమార్, మరియు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# వరుస చలివేంద్రాలు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్.




వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) : మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను తూర్పు కోట హనుమాన్ సెంటర్ ఏకశీల పార్క్ ఎదురుగా వరుస చలివేంద్రాలను స్థానిక కోర్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజలకు దాహం తీర్చేందుకు నగరం లోని అన్ని డివిజన్ లలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తుందని అందులో రంజాన్ లు ఏర్పాటు చేసి చల్లటి నీటిని పోయించి ఒక వాలంటీర్ ను కూడా నియమించడం జరిగిందని. రాబోయే 2నెలలు వేసవి మొత్తం ప్రజలకు చల్లటి నీటిని అందిస్తుందని.. అందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం కు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్,నగర మేయర్, స్థానిక మంత్రివర్యులు, తూర్పు శాసనసభ్యులు అందరికి ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య, నాయకులు చందర్, వీరన్న, కేశవరాజు, శ్రీనివాస్, కుమార్, రాంబాబు,కిరణ్, నరేష్,ఎసి రెడ్డి రమేష్, శివమ్, విజయ్,మధు, జార్జీ, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొంన్నారు.

# బడిబాట కరపత్రాలను ఆవిష్కరించిన ఎంఈఓ




లక్షెట్టిపేట, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి): మండలంలోని దౌడపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి హెలెన్ డారతి బడిబాట కపరత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... విద్యార్థుల మంచి భవిష్యత్తుకు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. రాబోయే విద్యా సంవత్సరం లో చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు సతీష్, రాజ కుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా

సికింద్రాబాద్, ఏప్రిల్17(వుదయం (ప్రతినిధి): ఏఐసీసీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జిషీట్ లో ఈడీ చేర్చడానికి నిరసనగా హైదర్ గుడా ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహాధర్నాకార్యక్రమానికి గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలిగా బయలుదేరి వెళ్లారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ



జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ప్రమాణ స్వీకారానికి ధన్పాల్ సూర్యనారాయణ జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ రావు పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ నాయకులు డాక్టర్ రఘు కన్నం అంజయ్య వివిధ మండల శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భూభారతి చట్టం అమలు రైతులకు ఎంతో మేలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం అమలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక మార్కెట్యార్డులోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని,భూభారతి,ధరణి స్థానంలో వచ్చిన ఈ చట్టంతో ఒకేరోజురిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పిస్తున్నట వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేముందు సంబంధిత భూమి సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తారని తెలిపారు. తహసీల్దార్ ద్వారాభూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడిమ్యుటేషన్ కోసం తిరగడం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని, పెండింగ్ సాదా బైనామా ద్వారా కూడా దింట్లో ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్,జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రవి,యూత్ అధ్యక్షులు రాందేని వెంకటేష్, మాజీ కౌన్సలర్ రాందేని వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేలా రాజు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

# కొత్త రేషన్ కార్డుల, రాజీవ్ యువ వికాస్ స్కీమ్ వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు



సత్తుపల్లి. ఏప్రియల్ 17 (వుదయం ప్రతినిధి) కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల ఇండ్లకు వెళ్లి ఎంక్వయిరీ నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు నగర్ రాజీవ్ నగర్ తదితర వార్డుల్లో వార్డు ఆఫీసర్ పర్యవేక్షణలో దరఖాస్తు చేసుకున్న కుటుంబాల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహ మాట్లాడుతూ ప్రజా పాలనలో,మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని అర్హులైన వారందరిని గుర్తిస్తున్నామన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లు నాగవాణి శ్రీనివాసరావు,

మెప్మా జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ ఆంగోతు రామారావు,కాకర్ల రామకృష్ణ,గుంట్రు సూర్య, నజీర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో ధరూర్ రోడ్డు పనులు ముమ్మరం

**ధరూర్ గ్రామ మాజీ సర్పంచ్ జె శ్రీనివాస్ రెడ్డి సొంత ఖర్చులతో**



(గద్వాల ఏప్రిల్ 17 వుదయం ప్రతినిధి )ధరూర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ తదితర ప్రాంతాలలో రోడ్డు గుంతల మయం కావడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్పందించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో గురువారం రోజు ధరూర్ గ్రామ మాజీ సర్పంచ్ జె శ్రీనివాస్ రెడ్డి సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. ధరూర్ రోడ్డుతో పాటు ఇంకా ఇతర రోడ్లలో కూడా మరమ్మత్ పనులు చేస్తామని ధరూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు జె శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అలాగే గద్వాల టౌన్ నుండి కొండపల్లి రోడ్డు వరకు రోడ్డు కూడా మరమ్మతులు చేయనున్నట్లు తెలిసింది..

# ఈడీ ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ..

**బీజేపీ కక్ష్యపూరిత రాజకీయాలకు తెరదించుతాం ...**

**– టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి...**




( గద్వాల ఏప్రిల్ 17 వుదయం ప్రతినిధి )సిబిఐ,ఈడి లాంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి ఆరోపించారు...టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం విలేకరులతో ఒక ప్రకటనలో ధరూర్ రవి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడి ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు...ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు.అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు.నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామన్నారు.కాంగ్రెస్ అగ్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామని ఒక ప్రకటనలో ధరూర్ రవి హెచ్చరించారు.

# భూభారతి చట్టం సామాన్యులుకు అర్థమయ్యేలా రూపొందించారు....... కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



సూర్యాపేట ఏప్రిల్ 17(వుదయం) భూభారతి చట్టం 2025 సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించారని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. గురువారం హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని నేరేడుచర్ల మండల కేంద్రంలో భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకురొచ్చిందని జిల్లా స్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. మండల స్థాయిలో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన తెచ్చేందుకు జిల్లాలోని 23 మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయి కానీ భూభారతి చట్టం ద్వారా సమస్యని తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చని తెలిపారు. గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని నియమించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 19న వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై అవగాహన సదస్సు...




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి),ఒకే దేశం ఒకే ఎలక్షన్ అనేది దేశంలో ఎన్నికల ఖర్చులను తగ్గించాలని లక్ష్యంతో దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని ఉద్దేశంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 129వ రాజ్యాంగ సవరణ బిల్లుతో పార్లమెంట్లో ప్రవేశపెట్టడం దానికి దాదాపు 269 మంది ఎంపీలు అనుకూలంగా ఓటు వేయడం జరిగిందని, భారతదేశంలో వన్ ఎలక్షన్ నిర్వహించడం వలన దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణకయ్యే లక్షల కోట్ల ప్రజాధనం వృధా కాకుండా, అధికారుల పని భారాన్ని తగ్గించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న ఒకే దేశం ఒకే ఎలక్షన్ అనే అంశం పైన ప్రజలకి అవగాహన కల్పించడానికి
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అధ్యక్షతన
ఈనెల 19న ఉదయం 11 గంటలకి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లోని శ్రీకృష్ణ గార్డెన్ లో పార్టీలకతీతంగా అందరూ పాల్గొని మీ అభిప్రాయాలను తెలియజేయవచ్చని అందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ తెలిపారు.

# అంబేద్కర్ దేశానికి చేసిన మేలు వెలకట్టలేనివి...

**కొనియాడిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



జగిత్యాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ రచన రూపంలో బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన మేలు వెలకట్టలేనిదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ రావు అన్నారు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుగ్గారం బిజెపి మండల అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ మంచే రాజేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గురువారం ప్రపంచ దేశాలు కూడా అనుసరిస్తున్నాయన్నారు అంత గొప్ప మహానుభావుడు జన్మించిన ఈ భారత గడ్డపై మనం జన్మించడం మన అదృష్టమన్నారు అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని అన్ని వర్గాల కొరకు పని చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు గురువారం ఆయన మార్గంలో యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు ఈసమావేశంలో ఓరుగంటి చంద్రశేఖర్ కస్తూరి సత్యం బండారి లక్ష్మణ్ గాజు భాస్కర్ కుమ్మరి తిరుపతి గోపతి జనార్ధన్ లవన్ మందపల్లి శ్రీనివాస్ సంగేపు గంగారం పల్లికొండ అనిల్ ఆకుల రాజు బండారి సత్తయ్య చిట్ల సునీల్ దొనకండి నరేష్ గుంటి ఐలెన్ గడ్డం మహేష్ బంద్ర హరీష్ కప్పల నరేష్ వడుకాపురం సతీష్ సోమ మల్లేష్ నక్కరాజు రామ్ చరణ్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి పంచిత ధర్మరాజు సంపత్ రావు సూరజ్ శ్రీధర్ మాధవ్ హరీష్ రాందాస్ విజయ్ వెంకటగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద పాఠశాలలో గ్రాడ్యుయేట్ డే



జన్నారం, ఏప్రిల్ 17(వుదయం విలేఖరి) జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో యూకేజీ చిన్నారులకు ఘనంగా గ్రాడ్యుయేట్ డే నిర్వహించారు.విద్యార్థులు ఫ్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ లోకి వెళుతున్నందున వారిలో ఉత్సాహం నింపడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తిరుపతి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ సుఖ ప్రసవాలను ప్రోత్సహించాలి

**–జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా.ముస్కు జైపాల్ రెడ్డి**





ధర్మపురి ఏప్రిల్ 17(వుదయం విలేకరి):గర్భిణీలు సాధారణ సుఖ ప్రసాదం జరిగేలా వైద్య సిబ్బంది వారికి ప్రోత్సహించాలని మాతా శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్ రెడ్డి సూచించారు .గురువారం పట్టణం లోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా గైనకాలజిస్టు ,మత్తు వైద్య నిపుణులు, డాక్టర్లు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ధర్మపురిచుట్టుపక్కల ఉన్న వెల్గటూర్, బుగ్గారం మండల పరిసర ప్రాంతాల నుంచి గర్భవతులను తప్ప నిసరిగా సాధారణ ప్రసవం జరిగేలా సమీప ఆస్పత్రులకు తీసుకువెళ్లాలని సూచించారు. ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం లకు నిర్దేశిత లక్ష్యాన్ని విధించారు. గర్భవతిగా నమోదు చేసినప్పటి నుంచే వారిని సాదరణ ప్రసవానికి సన్నద్ధం చేయాలని, పౌష్టికాహారం తీసుకుంటూ యోగా లాంటి ఎక్సర్సైజులు చేస్తే సాధారణ కాన్పులు సులభ మేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆసుపత్రి సూపరిండెంట్ డా.రవి,డిసిహెచ్ డా. రామకృష్ణ, హెచ్ ఈవో రాజేశం, సూపర్వైజర్ శ్యామ్,గైనకలాజిస్ట్ డా.స్వాతి, డా.అఫ్రిద్,ఈఎన్ టి డా.శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి

**రోడ్డు సౌకర్యాలు బాగున్నాయి**

**బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న జనాలు**

**సంగెం రమేష్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యదర్శి**



చెన్నరావుపెట ఏప్రిల్17(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలం లోని ఎల్లాయగూడెం పాపయ్యపేట బొజెర్వు పరిసర ప్రాంతాలలో ఉన్న తండాలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి, గతం లో నర్సంపేట నుండి నాగారం వరకు బస్సు నడిపేవారు తరువాత రోడ్లు బాగా లేవని ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం నిలిపివేశారు కానీ ఇప్పుడు రోడ్లు బాగా వున్నాయి కాబట్టి మళ్ళీ బస్సు సౌకర్యం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి ఎన్ హే హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ ప్రభుత్వాన్ని ఆర్టీసీ అధికారులను కోరారు

# సింగరేణి ఖ్యాతిని మరింతగా పెంచాలి

## –బెల్లంపల్లి ఏరియా జిఎం విజయ భాస్కర్ రెడ్డి



బెల్లంపల్లి, ఎప్రిల్17 (వుదయం ప్రతినిధి) వారసత్వంగా సింగరేణి ఉద్యోగంలో చేరే యువకులు సింగరేణి ఖ్యాతిని మరింత గా పెంచాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం గోలేటి జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ముగ్గురు, మృతి చెందిన ఒక ఉద్యోగి వారసులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కు తరగని వనరులు ఉన్నాయన్నారు. యువ ఉద్యోగులు తమ ముందు తరం ఉద్యోగుల్లా సంస్థ మనుగడను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలన్నారు. క్రమశిక్షణతో పని చేసి ఉత్పత్తి, ఉత్పాదకత, లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని చెప్పారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు మరెక్కడా ఉండవని కొనియాడారు. విధులకు గైర్హాజరు కాకుండా పని చేసి సంస్థ, కుటుంబ ఉన్నతికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐటియూసి బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్ , ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, డిజిఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, డివైపిఎం వేణు , సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ





యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : చందేవల్లి లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోటకొండూరు మండలంలోని చందేపల్లి ఉన్నత పాఠశాలలో కి నూతనంగా తీసుకువచ్చిన అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని జిల్లా విద్యాధికారి కె సత్యనారాయణ, మండల విద్యాధికారి కె రఘురాం రెడ్డి మరియు చాడ కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం బాలగంగాధర్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థులతో వారి యొక్క సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. కాసేపు విద్యార్థులతో కలసి సరదాగా ఆడుకుని పాఠశాలలోని మౌలిక వసతుల అభివృద్ధి కొరకు గ్రామ పెద్దలు సహకరించాలని తగిన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి రమేష్ డ్యూటీ టీచర్ ఎస్ ప్రమీల రాణి తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాదిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణి చేసిన డీ ఎమ్ అండ్ హెచ్ ఓ డా. కళావతి భాయ్

మధిర ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) మధిర గవర్నమెంట్ హాస్పిటల్ ఆరోగ్యశాఖ పరిధిలో నడుస్తున్న మధిర పీపీ యూనిట్, టీబీ యూనిట్ పనితీరు ఆకస్మికంగా విజిట్ చేసి రికార్డ్స్ చెక్ చేసినారు. మధిర టీబీ యూనిట్ పరిధిలో విలువైన క్షయ వ్యాదికీ మందులు వాడు తున్న కొంతమందికి స్థానిక మధిర పట్నంలో సీనియర్ ఆర్ ఎమ్ పి కస్తూరి హాస్పటల్ మేనేజ్ మెంట్ డాక్టర్ బి రాజు, డాక్టర్ వీ కళ్యాణి ఎం బి బి యస్ లు ద్వారా వితరణ చేసిన పౌష్టికహార కిట్లు ఒక్కో క్కరికి ఒక నెలకు సరిపడ వెయ్యి రూపాయలు విలువ చేసే కిట్లు డీ ఎమ్ హెచ్ ఓ చేతులు మీదుగా అందించినారు. ఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయ్ మాట్లాడుతు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం భగవంతునికి కానుక ఇచ్చి నట్లే అని ఆమె అన్నారు. మధిర టీబీ యూనిట్ నోడల్ ఆఫీసర్ ఎలిశెట్టి విజయ్ కుమార్,పీహెచ్ సి దెందుకురు టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ ల్యాబ్ సూపర్ వైజర్ శివ పనితీరును మేడం అభినందించారు.

ఈ కార్యక్రమంలో మధిర గవర్నమెంట్ హాస్పిటల్ వైద్య లు డాక్టర్ అనిల్ కనకపుడి, డాక్టర్ ప్రేమ్, పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ రాంమోహన్ నాయక్, డాక్టర్ మణి హర్షిత్, డాక్టర్ అమీనాజ్, పీహెచ్ సి దెందుకురు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీ సెర్ వీ వెంకటేశ్వర్లు, రేడియో గ్రాఫర్ సుదర్శన్ హెల్త్ అసిస్టెంట్ లు ఎఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రత్యక్ష అవగాహన



జన్నారం, ఏప్రిల్ 17(వుదయం విలేకరి) అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పోన్కల్ పట్టణంలోని సుందరయ్య కాలనీలోని ప్రజలకు అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష అవగాహనా కల్పించారు.గ్యాస్, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరుగకుండ తీసుకోవల్సిన జాగ్రత్తలు ఒకవేళ అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఎలా ఆర్పి వేయాలి, ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ఎలా రక్షించుకోవాలో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా చూపించారు.అనంతరం వారికి అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రములను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు ఉన్నారు.